TIMES OF VARTHA (12-09-2024)MAADD_times of varha main (13-2).qxd 9/12/2024 6:21 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 12- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 44 | పేజీలు 08 | వెల : 6/-


## చీరెలు, గాజులు.. బూట్లు






టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సొంతపార్టీ ఎమ్మెల్యే లపైన నిప్పులు చెరిగి వారిపైన తీవ్ర వ్యాఖ్యలు చేయడం తో పాటు వారికి చీర, గాజులు పంపించారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడు తూ చీర, గాజులు కొనుక్కొని, వాటిని వేసుకుని నియోజకవర్గాలలో పర్యటించాలంటూ ఫిరాయింపు ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### దానం బిచ్చగాడు.. కడియం మోసగాడు

పూటకో పార్టీ మార్చే దానం నాగేందర్ బిచ్చగాడు.. చీటర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలంటూ కేపీ వివేకానందతో కలిసి ఆయన అసెంబ్లీ కార్యదర్శి నర సింహాచార్యులను కలిశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు ఉపఎన్నికలు వస్తాయని భయపడిపోతున్నారన్నారు. తీర్పు ను అమలు చేయాలని తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల సమయం ఇచ్చిందని గుర్తు చేశారు. చర్యలు తీసుకోకుంటే సుమోటోగా కేసు స్వీకరిస్తామని హైకోర్టు చెప్పిన విషయాన్ని నరసింహాచార్యులకు వివరించారు. ఆలస్యం చేయకుండా తక్షణమే వారిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.

### కౌశిక్‌రెడ్డికి శోభారాణి హెచ్చరిక

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరోసారి వివాదాస్పదంగా మారారు. బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేలకు చీర, గాజులు పంపుతున్నానని వాటిని వేసుకోవాలని ఆయన చేసిన వ్యాఖ్యలపై మహిళా కాంగ్రెస్ నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన మహిళా కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మహిళలను కించపరచడం మానుకోవాలని, మరోసారి ఆడవారిని కించరుస్తూ మాట్లాడేతే చెప్పుదెబ్బలు తప్పవని మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి హెచ్చరించారు.

## ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం రేవంత్ బుధవారం ఢిల్లీకి వెళ్లారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ సిఎం భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. వరద నష్టం అంచ నాలకు సంబంధించి కేంద్ర సాయాన్ని సిఎం కోరనున్నారు. భేటీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షం సృష్టించిన బీభత్సం, అస్తి, ప్రాణ, పంట నష్టాలపై సీఎం రేవంత్ ప్రధాని మోడీకి సీఎం రేవంత్రెడ్డి సమగ్ర నివేదికను అందజేయనున్నారు. దీనికి సంబంధించిన అపాయింట్‌ను ఫిక్స్ అయినట్టుగా సమాచారం. మరోవైపు ఢిల్లీ పర్యటనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో నేడు (గురువారం) భేటీ కానున్నారు. అదేవిధంగా వరద బాధితుల సహాయార్థం కేంద్రం నుంచి నిధులు విడుదల చేసి ఆదుకోవాలని హోంమంత్రిని కోరనున్నారు. సిఎంతో పాటు ఢిల్లీకి కొత్త పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా వెళ్లనున్నారు. అనంతరం వారు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని కలువనున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన రెండురోజులు పాటు ఉండే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి.

# చెరువును చెరబడితే.. చెరసాలే!

- ఆక్రమణదారులు స్వచ్ఛందంగా వదిలేయాలి.. లేదంటే నేలమట్టం చేస్తాం
- ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోనివి రెగ్యులరైజ్ చేయం
- మూసీ పరివాహక ప్రాంతంలో నివాసాలు ఏర్పరచుకున్న వారికి పునరావాసం కల్పిస్తాం
- పోలీస్ అంటే ఉద్యోగం కాదు.. భావోద్వేగం
- హైదరాబాద్, వరంగల్‌లో పోలీసుల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తాం
- డ్రగ్స్ రహిత తెలంగాణను రూపుదిద్దుదాం

సీఎం రేవంత్



పూర్తి చేసుకున్న సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

చెరువులను కబ్జా చేసి ఫాంహౌసలు నిర్మించుకున్నవారు స్వచ్ఛందంగా వాటిని కూల్చివేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. లేదంటే ఆ నిర్మాణాలను నేలమట్టం చేస్తామని, ఆక్రమణదారులను జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఆ వరదలు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లల్లోకి వెళ్తున్నాయని, వారు కష్టపడి సంపాదించుకున్నది మొత్తం కొట్టుకుపోతోందని చెప్పారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోనైనా, హైదరాబాద్‌లోనైనా, కృష్ణానది ఒడ్డున మునిగే ప్రాంతాలైనా దుర్మార్గుల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఆ ఆక్రమణల్ని తొలగించేందుకే తాము హైడ్రాను ఏర్పాటు చేశామన్నారు. బుధవారం హిమాయత్‌సాగర్‌లోని రాజబహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శిక్షణా కేంద్రంలో శిక్షణ

### డ్రగ్స్ రహిత తెలంగాణను రూపుదిద్దుదాం

రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక పదార్థాలను విక్రయించేవారి వెన్నులో దడ పుట్టేలా ప్రతి పోలీసూ వ్యవహరించాలనీ, రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా రూపుదిద్దుదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సైల నుంచి ఆయన గౌరవ వందనాన్ని స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం పెరిగిపోవటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. వ్యసనాల బారిన పడుతున్న యువతను ఆకర్షించటానికి డ్రగ్స్ మాఫియా నిరంతరం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నదనీ, దీనికి కొత్తగా విధుల్లో చేరబోతున్న ఎస్సైలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. నగరానికి మంచినీళ్లు అందించిన ఉస్మాన్‌సాగర్ పరివాహక ప్రాంతాలను

మిగతా 8లో..




# 262 ఆక్రమణలు నేలమట్టం



- పైరవీలు, ఒత్తిళ్లు బేఖాతర్
- ఆక్రమణలు, వాణిజ్య సముదాయాలు, ఫాంహౌజ్‌లు, లేఔట్లు నేలమట్టం
- 111.72 ఎకరాల భూమి స్వాధీనంపై ప్రభుత్వానికి నివేదిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడ్రా ఇప్పటి వరకు 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల భూమిని రక్షించినట్టు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. గత రెండు నెలల నుంచి ఔటర్ పరిధిలోని చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులు, నాలాలు, రోడ్లపై చోటుచేసుకున్న అక్రమ నిర్మాణాలను తొలగించినట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందులో బడాబాబులకు చెందిన అక్రనిర్మాణాలు, పార్కుల కబ్జాలు, రోడ్ల ఆక్రమణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం 23 ప్రాంతాల్లో కూల్చివేతలు చేపట్టగా అందులో 12 చెరువుల్లోని నిర్మాణాలను తొలగించి ఎఫ్‌టిఎ ల్, బఫర్ జోన్లను పరిరక్షించినట్టు కమిషనర్ తెలిపారు. 5 ప్రాంతాల్లోని పార్కులోకి చొచ్చుకొచ్చిన నిర్మాణాలను తొలగించినట్టు వివరించారు. కూల్చివేతల్లో ప్రధానంగా జీ+5. జీ+3, జీ+2, జీ+1 ఫ్లోర్ల భవనాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమీన్‌పూర్ లేక్‌లో చర్యలు తీసుకుని 51.78 ఎకరాలను, రాజేంద్రనగర్ శివరాంపల్లిలోని బూమ్‌రుఖ్ ఉద్దౌలా చెరువులోని నిర్మాణాలను నేల మట్టం చేసి 12 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామనీ, సున్నం చెరువు (మాదా పూర్)లో 10 ఎకరాలను, గండిపేట్ పరిధి లోని ఖానాపూర్‌లో 8.75 ఎకరాలను, గండిపేట్ చిల్కూర్‌లో 6. 5 ఎకరాలను, తుమ్మిడికుంటలోని ఎన్ కన్వెన్షన్‌లో నిర్మాణా లను తొలగించి 4.9 ఎకరాలను, గాజుల రామారంలోని చింతల్ చెరువులో ఆక్రమణలు తొలగించి 3.5 ఎకరాల భూమిని స్వాధీనం, మల్లంపేట్ చెరువులోని 2.50 ఎకరాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీబీఐ చార్జిషీట్‌పై విచారణ వాయిదా

### కోర్టు ముందు హాజరైన కవిత, సహనిందితులు




**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీబీఐ దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌పై విచారణను రౌస్ ఎవెన్యూ కోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈ చార్జిషీట్‌లోని కొన్ని పేజీలను తెలుగు నుంచి ఇంగ్లీష్‌లోకి అనువాదించి ఇవ్వాలని సీబీఐ అధికారులను ఆదేశిస్తూ తదుపరి విచారణను సెప్టెంబర్ 25కు వాయిదా వేస్తున్నట్టు ట్రయల్ కోర్టు వెల్లడించింది. ఈ కేసు వ్యవహారంలో జూన్ 7న కవితతో పాటు, మరో నలుగురిపై సప్లమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ చార్జిషీట్‌ను జులై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అలాగే అంతకు ముందు మనీష్ సిసోడియా, అమన్ డీప్ దళ్, బుచ్చిబాబు, అభిషేక్ బోయినపల్లి, ముత్తా గౌతమ్, సమీర్ మహేంద్రులపై సీబీఐ అదనపు చార్జిషీట్ వేసింది. ఈ చార్జిషీట్లపై బుధవారం సీబీఐ కోర్టు స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా విచారణ చేపట్టారు.



## బీజేపీకి అధికారమిచ్చుంటే కేసీఆర్‌కు జైల్లో పెట్టేవాళ్లం

### మాజీ సీఎం కుటుంబాన్ని ఖైదు చేయడం రేవంత్ వల్ల కావట్లే

### వరదలతో జనం అల్లాడుతున్నా కేసీఆర్ బయటికి రారేం ?

### రాహుల్ గాంధీకి దేశంలో ఉండే అర్హత లేదు: : బండి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీకి అధికారం ఇచ్చి ఉంటే.. అంకుశం సినిమాలో రామిరెడ్డిని గుంజుకుపోయినట్టుగానే కేసీఆర్ కుటుంబాన్ని గుంజుకుపోయి జైల్లో పెట్టేవాళ్లమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం జరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకున్నారని, అందువల్లే రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబం జోలికి వెళ్లడం లేదని ఆరోపించారు. విదేశాల్లో భారతదేశంపై తీవ్ర విమర్శలు చేస్తోన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఈ దేశంలో ఉండే అర్హత లేదని పేర్కొన్నారు. 'మిస్టర్ రాహుల్ గాంధీ... క్విట్ ఇండియా' అని నినదించారు. వరదలతో జనం అల్లాడుతుంటే కేసీఆర్ ప్రజల్లోకి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్‌కు 'నో ఎంట్రీ బోర్డు' పెట్టేశారని రీఎంట్రీ కలే అని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓట్లేస్తే అది నేడు భస్మాసుర హస్తమైందని ప్రజలు బాధపడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజా వ్యతిరేక మూటకట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. హామీల నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకే రుణమాఫీ సర్వే,

మిగతా 8లో..

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం.. కోసం కృషి చేయాలి



రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకార అందించినట్లయితే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడిన వారమవుతామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. హైదరాబాదులోని చర్లపల్లిలో గల బయోడిగ్రేడబుల్ ఫ్యాక్టరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల జంతువులకు, మనుషులు తీవ్ర అనారోగ్యాన బారినపడి ఆస్పత్రుల బారినపడి లక్షలు ఖర్చు చేసుకుంటున్నారన్నారు. ప్లాస్టిక్భూమిలోఅంతరించిపోయే విధంగా ఉండాలని అందుకు అనుగుణంగా బయోడిగ్రేబుల్ ద్వారా తయారుచేసిన ఉత్పత్తులను వాడినట్లయితే ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం బయోడిగ్రే డబుల్ ద్వారా ఉత్పత్తి అవుతున్న వస్తువులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆగ్రో సంస్థ ద్వారా బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను తయారుచేసి ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ప్రతినిధులు కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుకు మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఎండి రాములు, కంపెనీ ప్రతినిధులు, సురేష్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# జీవితాన్ని రసతరంగంలా మార్చుకున్న కవి రవి నటేశ్వర శర్మ




ఘనంగా నివాళులర్పించిన హరిదా, తెరసం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

తన జీవితాన్ని రసతరంగంలా మార్చుకున్న కవి "రవి నటేశ్వర్ శర్మ" అని పలువురు కవులు కొనియాడారు. జీవితాన్ని రసతరంగంలా మార్చుకున్న ఆదర్శ మూర్తి, మహాకవి, అవధాని, కవి పండితుడు, పండిత కవి డాక్టర్ నటేశ్వర శర్మ అని, ఆయన మరణం వాగ్దేవికి పుత్రశోకం కలిగించిందని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కవి పండిత లోకం పెద్ద దిక్కును కోల్పోయిందని, తెలంగాణ రాష్ట్రం మేరునగం లాంటి సాహితీ మూర్తిని పోగొట్టుకుందని ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. హరిదా రచయితల సంఘం స్థాపన సమయంలో అయాచితం చేసిన మార్గ నిర్దేశనాన్ని ఆయన తలుచుకున్నారు. తెలంగాణ సాహిత్య రంగానికి ఆయన ఒక దీపస్తంభమని నివాళి ఘటించారు. కేర్ డిగ్రీ కళాశాలలో హరిదా రచయితల సంఘం, తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ నటేశ్వర శర్మ సంస్మరణ సభ "నటేశ్వరునకు నివాళి" అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రముఖ కవి పంచరెడ్డి లక్ష్మణ్ మాట్లాడుతూ డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ ప్రాచీన కవిత్వానికి ఆధునిక కవిత్వానికి వారధిగా నిలిచాడని, తెలంగాణ సాహిత్యం పెద్దదిక్కు కోల్పోయిందని వేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ సరస్వతీ పుత్రుడనీ పద్యాన్ని ఐనా, వచనాన్నైనా రసవత్తరంగా రాయడంలో ఆయనది అందేవేసిన చేయి అని అంజలి ఘటించారు. తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం జిల్లా అధ్యక్షుడు తిరుమల శ్రీనివాస్ ఆర్య మాట్లాడుతూ అవధానిగా డాక్టర్ నటేశ్వర శర్మ శిఖరాగ్రాలను అధిరోహించాడని, ఎంతోమంది కవి పండితులకు ఆయన మార్గదర్శిగా ఎంతో ఎత్తుకు ఎదిగారని నివాళి అర్పించారు. కవి గాయకుడు సిర్ప లింగం మాట్లాడుతూ డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ ఇంత అద్భుతమైన కవీశ్వరుడో అంతే అద్భుతంగా పద్యాన్ని గానం చేస్తాడని, ప్రాణం పోస్తాడని నివాళి అర్పించారు. నవలా రచయిత పోతునూరి లక్ష్మణ్ మాట్లాడుతూ పోతన కాళిదాసుల వంటి మహాకవి డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ అని, సంస్కృత తెలుగు భాషలలో ఆయన కృషి అపారమని కొనియాడారు. తెలంగాణ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి గుత్ప ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభలలో అయాచితం నటీశ్వర శర్మ పద్య కవిగా చూపిన ప్రతిభ అపారమైనదని గుర్తు చేసుకున్నారు. కవి బాగుల యాదగిరి మాట్లాడుతూ డాక్టర్ నటేశ్వర శర్మ ఓరియంటల్ కళాశాల ప్రిన్సిపల్ నుంచి ఓరియంటల్ డిపార్ట్మెంట్ డీన్ దాకా చేపట్టిన ప్రతి పదవిని సాహిత్య వికాసం కోసం వినియోగించాడని తెలిపారు. ప్రముఖ కవి మల్లవరపు చిన్నయ్య మాట్లాడుతూ 60 పైగా రచనలు చేసిన సంపూర్ణ కవి అయాచితం నటీశ్వర శర్మ అని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, పోతునూరి లక్ష్మణ్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, వాగుల యాదగిరి, పంచ రెడ్డి లక్ష్మణ, శ్రీనివాస్ మల్లవరపు చిన్నయ్య, గుత్ప ప్రసాద్, శంకర్, మీసాల శ్రీనివాస్ రావు, కిరణ్, కొమిరిశెట్టి నాగరాజు, సిర్పలింగం పాల్గొన్నారు.


## టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

హైదరాబాద్ లో నూతనంగా పీసీసీ అధ్యక్షులు గా నియామకం అయ్యిన ఎమ్మెల్సీ బొమ్మా మహేష్ కుమర్ గౌడ్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలసి సన్మననించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ . మహేష్ కుమార్ గౌడ్ ని నియామకం చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి, సోనియా గాంధీ కి, రాహుల్ గాంధీ కి ,కేసి వేణుగోపాల్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్రకాంగ్రెస్నాయకులకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆహార పొట్లాల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని నిరుపేదలకు ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆహార పుట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పేదవారిని ఆకలి తీర్చే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మున్ముందు మా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాయికిరణ్, సాయిరాం, చరణ్, వినయ్, జితేందర్, తదితరులు, పాల్గొన్నారు.

## సర్వేల్ గ్రామంలో 32 విగ్రహాలకు ఒక్కొక్క విగ్రహానికి రూ.5వేల చొప్పున విరాళం

### పోలీస్ వెంకయ్య కుమారుడు కట్టెల రమ్య బాలకృష్ణ ఆధ్వర్యంలో



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సర్వేలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్వేలు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పోలీస్ వెంకయ్య కుమారుడు కట్టెల రమ్య బాలకృష్ణ సర్వేల్ గ్రామంలోని యువజన సంఘాల గణేశుని మండపాలకు ఐదువేల రూపాయలు చొప్పున దాదాపు గ్రామంలోని 32 విగ్రహాలకి దాతగా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షబ్బీర్ , శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, మాజీ దేవాలయ చైర్మన్ ఎల్లంకి చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ , సింగిల్ విండో డైరెక్టర్ పగిళ్ల యాదయ్య , వెనుముల శంకర్ రెడ్డి, చిలకరాజు రాజు ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుక్క స్వామి, వరికుప్పల యాదగిరి, చెరుకు నరేష్ గౌడ్, గుండె రాజేష్, పగిళ్ల శ్రీను ,చిలక రాజు విజయ్, చర్ల మహేష్, వీరమల్ల వినోద్, సుర్వి గోపీనాథ్ ,చర్ల మల్లయ్య, చిలువేరు బిక్షపతి, ఎస్.కె సాజిత్, ఎస్.కె జమాల్, బాలగోని క్రాంతి, శ్రీరామోజు యాదగిరి చారి, కాటం రాములు, శ్రీరామోజు కృష్ణమాచారి, బోయ అనిల్ కుమార్ యువజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఈనెల 15న రెడ్ల ఆత్మీయ సమ్మేళనం



పేదలకు అండగా ట్రస్ట్ ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

రెడ్ల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం అలాగే నాణ్యమైన విద్యకై స్కూల్, హాస్టల్ భవన సముదాయముల నిర్మాణం చేయుటకై "రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి విద్యా పరిషత్ ట్రస్ట్" ఆధ్వర్యంలో తేది: 15 న కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెడ్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గంలో ఎంతో మది నిరుపేదలు విద్యార్థులు ఉన్నారు, వారికి ఉన్నత చదువులు చదవాలని ఆసక్తి ఉన్నప్పటికీ నిరుపేదత్వం అడ్డు రావడం వల్ల ఉన్నత విద్యలకు దూరమవుతున్నారు. అంతే కాకుండా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలని ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా నిర్ణయించడం చర్చించడం రెడ్డి సంఘం నిర్ణయించుకుంటుంది. ఈ మేరకు కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 15 న జరగనున్న కామారెడ్డిలో జరిగిన రెడ్ల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడానికి అందరు ముందుకు రావాలని రెడ్డి సంఘం పిలుపునిచ్చింది రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి బాణాల మల్లారెడ్డి ,బాన్సువాడ రెడ్డి సంఘం అధ్యక్షుడు మాసాని అశోక్ రెడ్డి ,కార్యదర్శి పాశం రాజిరెడ్డి, బోర్లం రెడ్డి సంఘం అధ్యక్షుడు పరవా రెడ్డి రెడ్డి సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చిన మున్సిపల్ సిబ్బంది అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పురపాలక సంఘ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, కమిషనర్ శ్రీహరి రాజు ల ఆదేశాల మేరకు భారీ వర్షాల కారణంగా, వినాయక నిమర్జనం సందర్భంగా రోడ్లపై ఏర్పడిన గుంతలను బుధవారం మున్సిపల్ కార్ సిబ్బంది, అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎజాజ్ , కౌన్సిలర్లు హకీమ్, కిరణ్, నార్ల ఉదయ్, రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలి

### బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని ఓల్డ్ సిండికేట్ బ్యాంక్ వద్ద బాలల గణేష్ మండలి వద్ద ఘనంగా పూజా కార్యక్రమాల భజనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బాన్సువాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా పాల్గొని ఘనంగా వినాయకుని పూజ నిర్వహించారు. బాన్సువాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జీవించాలని వినాయక నవరాత్రుల సందర్భంగా గణపతి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి ముందు తరాలకు హిందూసాంప్రదాయాన్ని ప్రపంచానికి చాటే విధంగా మన భారత దేశం సనాతన ధర్మాన్ని కాపాడుతూ వస్తుంది ప్రతి ఒక్కరూ వినాయక చవితి నవరాత్రులు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండపం నిర్వాహకులు, భక్తులు, హిందూ బంధువులు ,తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా పరియా కా షాప్ పుట్టినరోజులు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



చిన్న వయసులో కెసిఆర్, బీఆర్ఎస్ పార్టీ మీద ఎంతగానో అభిమానం, గౌరవం ఆప్యాయత ఉండడం చాలా సంతోషం అని ఈ ఫోటో సోషల్ మీడియాలో కేటీఆర్ కి ట్వీట్ చేయడం జరి గిందని బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబెర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు బా న్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నుండి ఆ చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశరు.

## పార్టీ నాయకుడి మృతి..పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



పిట్లం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ ఏనుగండ్ల బాల్ రెడ్డి మృతి చెందడంతో బుధవారం ఆయన స్వగృహంలో వారి భౌతిక దేహాన్ని జుక్కల్ బి ఆర్ యస్ పార్టీ ఇన్ చార్జ్, మాజీ ఎమ్మెల్యే గౌరవ శ్రీ హన్మంత్ షిండే గారు స్థానిక బి ఆర్ యస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని బాల్ రెడ్డి పాడే మోసారు.

# మెడికల్ షాపుల్లో అనుచిత వ్యాపార పద్ధతులు అరికట్టాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మెడికల్ షాపుల్లో అనుచిత వ్యాపార పద్దతులు అరికట్టాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. హైదరాబాద్ వెంగళరావు నగర్ లోని తెలంగాణా ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ బి. యోగానందం ను కలిసిన దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు పల్లె పాడు దామోదర్, వినియోగదారుల రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, ఏఐసిడబ్ల్యుసి జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు దొంతి శిల్పా రెడ్డి, నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు గైని రత్నాకర్, గడప రవి కుమార్ లు రిజిస్ట్రార్ కలిసి వినతిపత్రం సమర్పించారు. మహారాష్ట్రలో మాదిరిగా తెలంగాణా రాష్ట్రంలో ప్రతీ మెడికల్ షాపు ముందు " డిస్కౌంట్ లు లేని వివరాలు, నాణ్యత " పోస్టర్ లు ప్రదర్శించాలని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, నిజామాబాద్ ప్రాంతాల్లోని మెడికల్ షాపుల్లో డిస్కౌంట్, ఆఫర్ల మందుల అమ్మకాలు, ఫార్మాసిస్టులు లేని మెడికల్ షాపులు తదితర అనుచిత వ్యాపార విధానాలు అరికట్టాలని కోరారు. అదేవిధంగా మందుల కొనుగోలులో ఫార్మసి చట్టాల ప్రాధాన్యత పై చైతన్య సదస్సులు నిర్వహించాలని వినియోగదారుల ప్రతినిధులు రిజిస్ట్రార్ కు విన్నవించారు





# బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ – 2025 లో భాగంగా బీ.ఎల్.ఓ లు ఇంటింటికి వెళ్లి బీఎల్ఓ యాప్ ద్వారా కుటుంబ సభ్యుల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. అవసరం ఉన్న చోట పోలింగ్ కేంద్రాలను విభజించడం, కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాంటి పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తే, వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని సూచించారు. అక్టోబర్ 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటించడం జరుగుతుందని, దానిని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలన్నీ పోలింగ్ బూత్ ల వారీగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 18వ తేదీ లోపు రెండు పర్యాయాలు పోలింగ్ బూత్ స్థాయిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రాఫ్ట్ రోల్ లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సవరించడం జరుగుతుందన్నారు. కాగా, ఓటరు జాబితాలో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖుల పేర్లు ఉన్నాయా, లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా పేరు నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు చూడాలని కోరారు. అర్హులైన వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిమజ్జన శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని వినాయకుల నిమజ్జన బావులను, బావుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ వికాస్ మహతో దృష్టి సారించారు. వినాయకుల నిమజ్జనంలో భాగంగా జరిగే వినాయకుల శోభాయాత్ర కు సంబంధించిన రూట్ మ్యాప్ ను ఏసీపీ శ్రీనివాస్ తో కలిసి సబ్ కలెక్టర్ వికాస్ మహతో బుధవారం పరిశీలించారు. గణేష్ నిమజ్జనం కోసం చేయాల్సిన ఏర్పాట్ల గురించి,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ చర్చించారు. పట్టణంలో వినాయకులను నిమజ్జనం చేసే ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద భావి,పసుపు వాగులను పరిశీలించారు. నిమజ్జన సమయంలో తీసుకోవలసిన చర్యలు జాగ్రత్తలను తెలిపారు. వారితో పాటు తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, పట్టణ,రూరల్ సీఐలు వెంకటనారాయణ,కోలా నరేష్, కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, విద్యుత్తు, ఆర్ అండ్ బి శాఖల అధికారులు ఉన్నారు.

# ఆర్బీఐ ఆధ్వర్యంలో నిర్వహించే క్విజ్ పోటీలో పాల్గొనండి



**లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహన్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపించబడి 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఆన్ లైన్ క్విజ్ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ అశోక్ చౌహన్ తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 17 లోగా ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఇద్దరు విద్యార్థులు ఒక టీంగా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలు అన్ని కళాశాలల నిర్వాహకులకు పంపించడం జరిగిందన్నారు. నాలుగు దశలలో ఈ క్విజ్ పోటీలు ఉంటాయని తెలిపారు. మొదటి దశలో ఇంటి నుంచే విద్యార్థులు పాల్గొనవచ్చని సూచించారు. అనంతరం జరిగే రెండు, మూడు, నాలుగు దశల క్విజ్ పోటీలకు మాత్రం వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి భారీగా నగదు బహుమతి, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ను ఆర్.బీ.ఐ, హైదరాబాద్ వారిచే అందించడం జరుగుతుందని ఎల్.డీ.ఎం వివరించారు. డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.

# వినాయక విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య



ఇలాంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలి

**ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పేట బోయి గల్లీలో వినాయకుని విగ్రహం ద్వాంసం చేసినవారిని కఠినంగా శిక్షించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతు గణపతి నవరాత్రుల సందర్బంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం చేతులు విరగగొట్టి కిరీటాన్ని ద్వాంసం చేయడం హెయమైన చర్య అని అన్నారు. యావత్ హిందూ సమాజం ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించే హిందువుల ఆరాధ్య దైవం అయిన వినాయకుని విగ్రహం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిని 24 గంటల్లో పట్టుకొని దొషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఏసీపీతో ఫోన్ లో మాట్లాడి ఆదేశించారు. గణపతి నవరాత్రులు ముగిసే వరకు పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు గస్తీ కాస్తూ ఎటువంటి అవంతరాలు జరగకుండా చూడాలని అవసరమైన ప్రదేశాల్లో పోలీస్ భద్రత పెంచాలని పోలీస్ శాఖకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ టౌన్ ఎస్సై, 28వ డివిజన్ కార్పొరేటర్ ఇల్లందుల మమత ప్రభాకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నందు, గణేష్ మండప నిర్వాకుడు శివరత్రి సంతోష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు దాత్రిక రమేష్, బిజెపి నాయకులు ఆనంద్, హరీష్, బాబీ సింగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సహకారంతో



**నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత.**

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పులమోని గాలయ్య ఇటీవల మరణించగా అతని దశదినకర్మ కార్యక్రమానికి అవసరమగు బియ్యం మరియు ఇతర సరుకులను.. ఈరోజు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం ఆధ్వర్యంలో గాలయ్య కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.కష్టకాలంలో మా కుటుంబానికి అండగా నిలిచినందుకు గాలయ్య కుటుంబ సభ్యులు కర్నె ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డెపెల్లి రాములు సాగర్,ఉప్పల శ్రీనివాసులు, చిలువేరు బుగ్గరాములు,గుండమల్ల సతీష్ కుమార్,ఎరోళ్ళ లింగస్వామి,ఎడ్ల సత్తయ్య,శికిలమెట్ల ప్రభాకర్, మందుగుల సాయికిరణ్,చింతకింది ఉషామ్మ, చిలువేరు యాదయ్య, గ్రామస్థులు భూపాని బలరాం,ఉపరమోని యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డాగ్ గోల్డి మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించిన అదనపు పోలీస్ కమీషనర్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్

డాగ్ గోల్డీ మృతి పట్ల జిల్లా పోలీసు అధికారులు శ్రద్ధాంజలి ఘటించారు. బుధవారం ఉదయం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహించే డాగ్ గోల్డి (మందుపాతరలను గుర్తుపట్టేది) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగినవార్ ఆదేశాల మేరకు అదనపు డి.సి.పి (అడ్మిన్) బి. కోటేశ్వర్ రావ్ పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించి పోలీస్ బ్యాండ్ తో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాగ్ గోల్డి 2016 బ్యాచ్ నుంచి విధులు నిర్వహిస్తుందని, ప్రెసిడెంటు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, ఇవాంక ట్రంప్, అసెంబ్లీ, ఉప్పల్ స్టేడియం మొదలగు డ్యూటీలు నిర్వహించడమే కాకుండా అనేక పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగిందని అన్నారు. డాగ్ గోల్డీకి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, హెూమ్ గార్డ్సు ఎ.సి.పి అరుణ్ కుమార్, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ (అడ్మిన్) సతీష్, (ఎమ్.టి.ఓ) తిరుపతి, (వెల్ఫేర్) శ్రీనివాస్, జిల్లా వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ డాక్టర్ హన్మంత్ రెడ్డి, డాగ్ స్కాడ్ సిబ్బంది మనోహర్, సాయన్న, జగదీష్, మోహన్, శ్రీకాంత్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు టిపిసిసి అధ్యక్ష పదవి ఇచ్చినందుకు హర్షం

**బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియాకం పట్ల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీల ఆకాంక్షలను గౌరవించే సామాజిక సమీకరణాలు దృష్టిలో పెట్టుకొని చివరికి బీసీలకు పిసిసి అధ్యక్ష పీఠం కట్టబెట్టి బీసీ లను గౌరవించిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి, బీసీల తరపున ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు .

# ఇబ్బందులకు గురి చేస్తున్న పండ్ల బండిని తొలగించాలి

**ఆటో డ్రైవర్స్ యూనియన్**



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న పండ్ల బండిని తొలగించాలని ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ కు ఆటోలతో ర్యాలీగా తరలివచ్చి పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త బస్ స్టాండ్ లోని ఆటో స్టాండ్ వద్ద పండ్ల బండి వ్యాపారి రోడ్డును ఆక్రమించుకుని ప్రజలకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, పండ్ల బండితో ట్రాఫిక్ జామ్ కావడంతో బస్ స్టాండ్ వద్ద ఆటో నడుపుకునే తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఫ్రూట్ బండి వ్యాపారికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోక పోగా తమపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డును ఆక్రమించుకున్న ఫ్రూట్ బండిని తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. గతంలో పట్టణ సీఐ వీరయ్య దృష్టికి తీసుకుపోవడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# రాంపూర్ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త -పిట్లం

ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద రాంపూర్ కాంప్లెక్స్ లో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీలత మాట్లాడుతూ పరీక్ష ఎలా నిర్వహించారు. పిల్లలు ఎంత వరకు సఫలీకృతం అయ్యారు అని పాఠశాలల వారీగా రివ్యూ నిర్వహించారు. అనంతరం ప్రతి పాఠశాలలో ముఖ గుర్తింపు హాజరు, మధ్యాహ్న భోజనం తిన్న పిల్లల సంఖ్య ఆన్లైన్లో యాప్ ద్వారా పంపడం, బేస్ లైన్ టెస్ట్ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడం, ఆన్లైన్లో పిల్లల సంఖ్య, పాఠశాలలో నమోదై వున్న సంఖ్యకు సరి సమానంగా ఉండేటట్లు చూడడం మొదలైన విషయాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ నార్య , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు , ఆ ప్రాంత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపాల్ ఠాకూర్ తది తరులు పాల్గొన్నారు.

# గణేషునికి చిన్నారుల ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని ఎల్.బి.ఎస్ నగర్ లో శ్రీ బాల గణేష్ మండలి వద్ద చిన్నారులు గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం కాలనీలో చిన్నారులు ప్రతిష్ఠించిన వినాయక మండపంలో స్వామి వారికి పూజలు చేపట్టి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్మితేష్, సాత్విక్, సుమిత్, సాకేత్, నేహన్ రాజ్, వర్ధన్, చరణ్, సారథి, సాయి రోహిత్, కరణ్, సంకేత్, అమిత్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు పిట్లం విద్యార్థిని

టైమ్స్ ఆఫ్ వార్త – పిట్లం



ఈ నెల 9 వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వంచలో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో టోర్నమెంట్లో మంచి ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిట్లం 8వ తరగతి విద్యార్థిని మహాలక్ష్మి ఈ నెల 13 నుండి 15 వరకు ఖమ్మంలోని కల్లూరు మిని స్టేడియంలో జరిగే 34వ రాష్ట్రస్థాయి ఖో ఖో సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ సంజీవులు తెలియజేశారు. ఈ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు దేవి సింగ్ ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-09-2024


## యూనివర్సిటీ పీజీ అడ్మిషన్స్‌లో పిడిఎస్‌యూ హెల్ప్ డెస్క్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో నూతన పీజీ అడ్మిషన్స్ జరుగుతున్న సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అడ్మిషన్స్ కోసం గ్రామీణ ప్రాంతాల నుండి యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అడ్మిషన్స్ పూర్తయ్యేంతవరకు పి.డి .ఎస్. యూ విద్యార్థి సంఘం సహాయ సహకారాలు అందిస్తుందని, యూనివర్సిటీ అధికారులు ఏదైనా ఇబ్బందులు గురి చేస్తే మా దృష్టికి తీసుకురాగలరని, ఎటువంటి సహాయం కావాలన్నా మాకు సంప్రదించగలరనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు ప్రిన్స్, రవీందర్, బిందు, రాకేశ్, మణికంఠ, రాకేశ్, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల సర్వీసులను, సిబ్బందిని పెంచాలి ..



పిఒడబ్ల్యు, పిడిఎస్‌యూ, పివైఎల్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్టీసీ బస్సుల సర్వీసు లను పెంచాలని, పనిచేసే సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళ, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు.) జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సంధ్యారాణి మాట్లాడుతూ, తాడెం, మోపాల్, కులాస్పూర్, కంజర, ముల్లంగి, ఘన్పూర్, డిచ్పల్లి బస్టాండ్ వరకు బస్సుల సౌకర్యం సర్వీస్ లను పెంచాలని కోరారు. సిర్పూర్ ముదకపల్లి బార్సి సింగంపల్లి గ్రామంలో బస్సు సౌకర్యం పెంచి సర్వీసులను పెంచి విద్యార్థులకు, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనేక గ్రామాలకు గతంలో కంటే ఇప్పుడు బస్సు సర్వీసులు తగ్గినాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు కేటాయించడం బాగుంది కానీ ప్రయాణికుల సంఖ్యకు తగిన విధంగా, ముఖ్యంగా మహిళలకు సౌకర్యవంతమైన ప్రయాణం చేయడానికి బస్సు సర్వీసులు లేకపోవడం బాధాకరమన్నారు. బస్సులు సరిపోక ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. పల్లె వెలుగు బస్సుల ప్రతి గ్రామానికి సర్వీసులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీలో సిబ్బంది కూడా నియమించాల్సిందిగా డిమాండ్ చేశారు. వెంటనే బస్సుల సౌకర్యాలు, సర్వీస్ లను, సిబ్బందిని పెంచి విద్యార్థులకు ప్రయాణికులకు ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గౌర, పి.డి.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, పి.వై.ఎల్. యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, మహిళా సంఘం నాయకులు లలిత, సువర్ణ, భాగ్య, భూలక్ష్మి, లావణ్య, నాగమణి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు తొర్లికొండ జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాలోని తొర్లికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 8న సుద్ధపల్లిలో జరిగిన బాలికల, 9న ఆర్మూర్ లో జరిగిన బాలుర జిల్లా జూనియర్ బేస్ బాల్ జట్ల ఎంపికలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి ఈనెల 13 నుంచి 15 వరకు ఎన్టీఆర్ స్టేడియం నిర్మల్ లో జరగనున్న రాష్ట్ర జూనియర్ బేస్ బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో బాలికల విభాగంలో బురుగు మైత్రి, గడ్డం సంధ్య, బాలుర విభాగంలో జక్కం పవన్, మురుగమ్ శివ సృజన్ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బేస్ బాల్ పోటీలకు ఎంపికైన పాఠశాల క్రీడాకారులను ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు కొండ్లెపు సాయిలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో 7వ వార్డులోని గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణేశుని పూజా కార్యక్రమాలు ముగించుకొని తధానంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గజం సత్యం విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గుజ్జరి శ్రవణ్ కుమార్ కాలనీవాసులు.గజం భద్రయ్య.గుజ్జరి శంకర్. కర్నాటి లింగస్వామి.ఐటిపాముల కుమార స్వామి. వాసం మహేష్.సుంకు పవన్. వాసం శివ కొంగరి అశోక్ గంజి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా మాదిరిగా నిజామాబాద్ లోనూ నిడ్రా ఏర్పాటు చేయాలి




తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాదులో ఏర్పాటు చేసిన హైడ్రా మాదిరి నిజామాబాదులో కూడా నిడ్రా ఏర్పాటు చేయాలని తెలంగాణ మేధావుల సంఘం చైర్మెన్ డాక్టర్ బి. కేశవులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుదవారం నిజామాబాదు నగరంలోని ఖలీల్ వాడిలో నిడ్రా ఏర్పాటు చేయాలని తెలంగాణ మేధావుల సంఘం ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ నిజామాబాదులో చెరువులు కుంటలు పార్కులు ఆక్రమణ లకు గురయ్యాయని వీటి నిరోధానికి నిడ్రా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిద రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నేతలు గద్దె భూమన్న, దండి వెంకట్, రమేష్ బాబు, రామ్మో హన్ రావ్, సుధాకర్, దేవారాం, అంకం జగదీష్, తెలంగాణ శంకర్, పెద్ది వెంకట్రాములు, అశోక్ గౌడ్, జనగామ చంద్రశేఖర్ శర్మ, పాకాల నర్సింలు, చింతల గంగాదాస్ పాల్గొన్నారు.

## వలిగొండ ఎస్సైని శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈతాప రాములు



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరోజు వలిగొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ యుగేందర్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలిపినారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపాక కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ కాంగ్రెస్ నాయకు లు బొడ్రాయి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రద్ధానంద్ గంజ్ అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శ్రద్ధానంద్ గంజ్ లోని గుమస్తా సంఘం గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. గుమస్తా సంఘం పెద్దమనుషులతో కలిసి ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు.భారతదేశంలో హిందువులు నిర్వహించే పెద్ద పండుగలలో ఒకటి గణపతి నవరాత్రులని చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు భక్తి శ్రద్ధలతో ఆ ఘననాతుణ్ణి పూజిస్తారని అన్నారు. మండపం నిర్వాహకులు గణేశుని నిమజ్జనం అయ్యేవరకు ఎటువంటి అవంతరాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, గుమస్తా సంఘం అధ్యక్షుడు కరిపే సత్యనారాయణ, అంజయ్య, గట్ల శ్రీనివాస్, గంగాధర్, చంద్రశేఖర్, బీజేపీ నాయకులు, ప్రభాకర్, ఆనంద్, హరీష్, బాబీ సింగ్, హరీష్ సుగంధం, వెంకటరమణ, శేఖర్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తి



ఎంపికైన బాలికల జట్టుకు మోర్తాడ్ లో సన్నద్ధ శిబిరం

ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎస్సై విక్రం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. ఈనెల 14 నుంచి 15 వరకు రమ్య గ్రౌండ్స్ కూకట్పల్లి సికింద్రాబాద్ లో జరిగే 43వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపికైన నిజామాబాద్ జిల్లా బాలికల జట్టుకు జిల్లా పరిషత్ హై స్కూల్ మోర్తాడ్ పాఠశాల లో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ప్రారంభ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ అధ్యక్షత వహించగా మోర్తాడ్ ఎస్సై బి. విక్రమ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, రవి, వినయ్ సాగర్, రాము, దీపిక, పద్మ, భూలక్ష్మి, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గణపతి మండపం దగ్గర ప్రత్యేక పూజలు .. అన్నదాన కార్యక్రమం..



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఈరోజు శ్రీ స్వర్గీయ బొడ్డుపల్లి దేవకమ్మ స్వర్గీయ బొడ్డుపల్లి పాపయ్య గార్ల జ్ఞాపకార్థం కుమ్మరి వాడలో గణపతి మండపం దగ్గర బొడ్డుపల్లి వెంకటేశా. కృష్ణ వారి కుటుంబ సభ్యులు కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టినారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి అనిత, పట్టణ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లు తెలిపారు. బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి అనిత, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంతో పాటు, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, విషజ్వరాలు, మెదడువాపు వంటి వాటిని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిజ్ఞ, సిహెచ్ఓ కె వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారులు, ఎంపీఓ లు, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు

TIMES OF VARTHA (12-09-2024)MAADD_times of varha main (13-2).qxd 9/12/2024 6:22 AM Page 5



# ఘనంగా కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి వర్ధంతి వేడుకలు



## కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి ఆశయాలను సాధిస్తాం

### సూర్యాపేట జిల్లా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి తాడిత పీడిత ప్రజల విముక్తి కొరకు భూ విముక్తి కొరకు దున్నేవాడికి భూమి దక్కాలని ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసిన కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి ఆశయాలను సాధిస్తామని ఆయన చూపిన ఉద్యమ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిద్దాంఅని పేర్ల నాగయ్య సిపిఐఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు అన్నారు. కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈరోజు తుంగతుర్తి మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద, కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి పసునూరు గ్రామంలో జన్మించి, పీడిత ప్రజల కష్టనష్టాలను చూసి చలించి పోయేవాడు అని అన్నారు. ఆకలి దప్పికలతో అల్లాడుతున్న పేద ప్రజలను కూడపెట్టి ఎన్నో ప్రజా ఉద్యమాలను నిర్వహించాడని అన్నారు. తన ఉపాధ్యాయ వృత్తిని మధ్యలోనే వదిలేసి పీడిత ప్రజా విముక్తి కోసం ఉద్యమ బాట పట్టాడని అన్నారు. పీడిత ప్రజా ఉద్యమాలను చూసి కంగుతున్నటువంటి నాటి నరహంతక సర్కారు ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు అరెస్టు చేసి బూటకపు ఎదురు కాల్పుల పేర చంపి వేసినారు అన్నారు. ఆయన మరణించినా,ఆయన ఆశయాల కోసం సిపిఎంఎల్ మాస్ లైన్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న అహంకార పూరిత, మతోన్మాద రాజకీయాలను ఎదిరిస్తూ, పీడిత ప్రజా ఉ ద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఈనాటి విప్లవకారులపై ఉంది అని అన్నారు. అందుకోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిరంతరము కృషి చేస్తుంది అన్నారు. అమరవీరుల ఆశయాలను మదిలోన తలచి, పీడిత ప్రజలతో మమేకమై కామ్రేడ్ సంజీవరెడ్డి గారు కలలు కన్న సమ సమాజం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య, పి వై ఎల్ జిల్లా నాయకులు వేరుపుల పరుశురాం, ఐఎఫ్టియు నాయకులు మామిడి సుధాకర్, పి వై ఎల్ నాయకులు ఎస్ కే యాకుబ్, ముజ్జిగ హుస్సేన్, నాయకులు బోయిన భాస్కర్,గుమ్మడోజు నారాయణ, ఎర్రబెల్లి వెంకన్న, ఎర్ర సాని అంజయ్య, కమటం బుచ్చయ్య, మల్లెపాక నాగయ్య, గుండాల లక్ష్మయ్య, జలగం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

## మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని, సత్వరమే పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పలు మున్సిపల్ సమస్యలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, పట్టణంలోని నార్లాపూర్, దొరల బంగ్లా, పాలచెట్టు, అంగడి బజార్, మార్కెట్ ఏరియాలలో స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. మార్కెట్ ఏరియా, నార్లపూర్, మందమర్రి బస్టాండ్ ఏరియాలోని మున్సిపాలిటీ వార్డులలో సీసీ రోడ్లు నిర్మించాలని, అన్ని వార్డు లలో వీది దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. బస్టాండ్, మార్కెట్ ఏరియాలలో సులభ్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, నాయకులు రాంటెంకి దుర్గరాజ్, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, నారాయణ లు పాల్గొన్నారు.

# చాపకిందనీరుల డెంగు కేసులు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం లో డెంగు కేసులు చాపకిందనీరుల ప్రబలుతున్నాయి. కల్లెడి ప్రధామిక ఆరోగ్యకేంద్రపరిధిలో మూడు కేసులు నమోదయ్యాయి. మాక్లూర్ మండల అమ్రాద్ తాండాలో మూడు డెంగు కేసులు,అలాగే మాక్లూర్ పి ఎస్ ఐ, మాక్లూర్ కేంద్రములో ఒక కేసు నమోదయ్యాని ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు. దీనితో అధికారులు అప్రమత్తమై అమ్రాద్ తాండాలో వైద్యశిబిరం నిర్వహించారు.ఈ శిబిరనికి 50 మంది రాగ, 9 మందికి జ్వరం రావడముతో వారికి రక్త పరీక్షలు నిర్వహించామని విస్తీర్ణ అధికారి ప్రవీణ్ రెడ్డి తెలియజేశారు.ఎంపీఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో అమ్రాద్ తాండా గ్రామ సెక్రెట్రి స్నేహతో కలిసి, డెంగు వ్యాధి సోకిన ఇళ్లలో, పరిషరాలలో స్ప్రే చేశారు.మురికి కాలువలలో బ్లీచింగ్నీ పౌడర్, నిల్వయున్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయించామని ఆరోగ్యాసిబ్బంది తెలియజేశారు. శిబిరంలో వైద్యాకారి డాక్టర్ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు ఇళ్ల చుట్టు,చుట్టుప్రక్కల ప్రదేశాలలో,నీవు నిల్వకుండా ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వీరితోపాటు ఆరోగ్యాసిబ్బంది సరిత, సూర్యకాంత్,ప్రభాకర్ కల్యాణి,ప్రసాద్, నాగలక్ష్మి, శశిబూషన్, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో పాడి ఆవుమృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి చెందిన ఘటన వెలుగుచూసింది.మాక్లూర్ మండలం దాస్ నగర్ కు చెందిన డి.నాగేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా యున్నాయి. తనకున్నటువంటి ఆవులను ప్రతి రోజులాగానే మేతమేపటానికి తీసుకువెల్లి, సాయంత్రం పశువుల కొట్టంలో ఆవ్రులను కట్టివేయగా, తన పాడిఆవు పశువులకొట్టంనుండి రాత్రి వెలలో గత రెండు రోజులక్రితం తెంపుకొని వెళ్ళిందని తెలియజేశారు. చుట్టుప్రక్కల వెతిగి చూడగా బుధవారం పొలం ప్రక్కన విద్యుత్ నియంత్రణ ప్రక్కన, కరెంట్ షాక్ తగిలి మరనించియున్నదని ఆవుయజమాని డి.నాగేష్ తెలియజేశారు. పాడిఆవు విలువ లక్షరూపాయలు యుంటుందని అన్నారు.

# డబ్ల్యూటీసి ఘటనలో అసువులు బాసిన వారికి శ్రద్ధాంజలి

## బిన్ లాడెన్ దుశ్చర్య విధానంపై యావత్ సిఖ్ సమాజ ఖండన

### న్యూయార్క్ సిటీలో నిజామాబాద్ సిఖ్ ప్రతినిది దర్శన్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




2001 సంవత్సరంలో అమెరికా దేశంలోని న్యూయార్క్ సిటీలో గల వరల్డ్ ట్రేడ్ సెంటర్ పై జరిగిన దాడిలో అసువులు బాసిన అమరులకు సిఖ్ సమాజం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. 2001 సంవత్సరం సెప్టెంబర్ 11న ఒసామా బిన్ లాడెన్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ పై విమాన దాడి చేసిన ఘటనలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఇందులో భాగంగా న్యూయార్క్ సిటీ లో గల వివిధ సిఖ్ గురుద్వారా సమాజ ప్రతినిధులతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గురుద్వారా ప్రబంధక్ కమిటీ మాజీ అధ్యక్షుడు సర్దార్ దర్శన్ సింగ్ సోఖీ పాల్గొన్నారు. ఆయనతోపాటు న్యూయార్క్ సిటీ లోని వివిధ గురుద్వారా ప్రతినిధులైన షాహిదా సాహెబ్ గురుద్వారా అధ్యక్షుడు సర్దార్ భూపేందర్ సింగ్, గురు నానక్ దర్బార్ అధ్యక్షుడు గులాటీ సింగ్, తోపాటు న్యూయార్క్ సిటీ గురుద్వారా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఒసామా బిన్ లాడెన్ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తూ న్యూయార్క్ సిటీ ప్రజలతో మేముంటామంటూ భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో ఐకమత్యంగా ఉంటూ ఇలాంటి దుశ్చర్యలను ఖండిస్తూ ప్రతిఘటించాలని ముక్తకంఠంతో నినదించారు.

# ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని పట్టణ ఏఎస్ఐ మాజీద్ ఖాన్ సూచించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర టెంపుల్ (ఎస్వీ)ఏరియాలో కల ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండపాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక మండపం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏఎస్ఐ మాజీద్ ఖాన్ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఈసందర్భంగా పోలీసు వారి సూచన మేరకు సీసీ కెమెరాను ఏర్పాటు చేసిన వినాయక మండలి నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలి నిర్వాహకులు ఎండి ఖాసీం, జాడ క్రాంతికుమార్, రాంసింగ్ , మేకల సాయి కుమార్, భీమా గణేష్, మేకల అరుణ్ కుమార్, కిందింటి కుమార్, రాజు శర్మ, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, హెూం గార్డు దాసరి శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# సక్రమంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



మండలంలోని ప్రతి గ్రామం, వార్డు లలో లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని మం డల ప్రత్యేక అధికారి, ఉద్యానవన శాఖ అధికారిని అనిత సూచించారు. బుధవారం ఆ మె మండలంలోని చిర్రకుంట, ఆదిల్ పేట, మామిడి గట్టు గ్రామపంచాయతీలలో పర్యటి ంచి, పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చే శారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలం విషజ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శిం చరాదని సూచించారు. అదేవిధంగా ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా, దోమల కాటుకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్, ఆయా పంచాయతీల కార్యదర్శులు శిరీష, సంధ్యారాణి, హిమబిందు లు పాల్గొన్నారు.

# ఉప్పల లింగస్వామిని పరామర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్




టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి తండ్రి ఉప్పల పెద్దలు మరణించగా వారి కుటుంబాన్ని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విచ్చేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ మృతిని గని ప్రమాదంగా గుర్తించాలి

## శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలి

### ఎస్సీఈయు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ఐకె 1ఏ గనిలో మృతి చెందిన శ్రీనివాస్ మృతిని గని ప్రమాదంగా గుర్తించి, రావాల్సిన అన్ని బెనిఫిట్ లు తొందరగా ఇప్పించి, వారి డిపెండెంట్ కు సూటబుల్ జాబ్ కల్పించి, శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట్ స్వామి బుధవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగళవారం అస్వస్థతకు గురై శ్రీనివాస్ పడిపోవడం జరిగిందని, వెంటనే అతనిని చికిత్స నిమిత్తం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి తీసుకురాగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే శ్రీనివాస్ మరణించినట్లు చెప్పారన్నారు. యాజమాన్యం రక్షణ విషయంలో పూర్తిస్థాయిలో పట్టించుకోవడంలేదని, అందువల్లనే సింగరేణిలో నిరంతరంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. ప్రతి కార్మికుడికి పని చేసే స్థలాల్లో ఎంత గాలి ఉండాలి, రిటర్న్ లో ఎంత గాలి ఉండాలి, గని ఉష్ణోగ్రత ఎంత ఉండాలి, దానితో పాటు ఆక్సిజన్ కొరతతో ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయనే విషయాలపై అవగాహనను యాజమాన్యం ప్రతినెల సమావేశాలతో కల్పించాలని సూచించారు. గెలిచిన సంఘాలు వారికి అనుకూలంగా ఉన్నవారిని సేఫ్టీ కమిటీలలో నియమిస్తూ ఉన్న, యాజమాన్యం చేసే చర్యలు కొన్ని పరిస్థితుల్లో వ్యతిరేకించకుండా, యాజమాన్యానికి అనుకూలంగా మారుతున్నాయని ఆరోపించారు. సేఫ్టీ కమిటీ సభ్యులందరికీ పూర్తిస్థాయిలో సేఫ్టీ, ఫైర్, ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. ఈ విషయాలపై ఏరియా సేఫ్టీ జిఎం, కార్పొరేట్ సేఫ్టీ జిఎం లు నిరంతరంగా పని స్థలాలను పరీక్షించి, కావలసిన రక్షణ చర్యలను నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించాలన్నారు. తనిఖీల్లో రక్షణ చర్యలు లేకుండా పనిచేయించినట్లయితే వెంటనే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే, ఇలాంటి ప్రమాదాలు జరగవని తెలిపారు. ఒకవేళ కార్మికులకు ఏదైనా జరిగినట్లయితే నేరుగా అధికారులను కలిసి, చెప్పుకునేలా అవకాశం కల్పించేలా పారిశ్రామిక సంబంధాలను అధికారులు కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా సేఫ్టీ కమిటీలలో గెలిచిన సంఘాలతో పాటు గనిలో సీనియర్ కార్మికులను ప్రతి విభాగం నుండి ప్రతి డిసిగ్నేషన్ నుండి అవకాశం కల్పించడం వల్ల వారి అనుభవంతో ప్రమాదాల నివారణకు సూచనలు ఇచ్చే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని యాజమాన్యం పరిశీలించాలని కోరారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

భారతీయ జనతా పార్టీ(బిజెపి) ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్లి, అధిక సంఖ్యలో సభ్యత్వం నిర్వహించి, విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో బుధవారం పట్టణ, మండల సభ్యత్వ నమోదు కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, పట్టణంలోని 42 పోలింగ్ బూత్ లకు బూత్ కు 200 చొప్పున మొత్తం పదివేల సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు.అదేవిధంగా మండలంలో 13 పోలింగ్ బూత్ లకు గాను 3000 సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో వేదిక ఏర్పాటు చేసుకొని, సభ్యత్వ నమోదు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ప్రబారి ఆరుముల పోశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పెద్దపల్లి చేరికల కమిటీ కన్వీనర్ అందుగుల శ్రీనివాస్, జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్లు కృష్ణమూర్తి, బంగారు వేణు, చెన్నూరు అసెంబ్లీ కన్వీనర్, జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్ అక్కల రమేష్, మండల ఇంచార్జ్ లు సంజీవరావు, డివి దీక్షితులు, జైపూర్ కన్వీనర్ మల్యాల రాజమల్లు, మండల అధ్యక్షుడు సుంకరి రాజేందర్, పట్టణ సభ్యత నమోదు కన్వీనర్ కోలేటి శివ, తుపాకుల శ్రీనివాస్, రాంటెంకి దుర్గారాజు, కట్ల తిరుపతి, పట్టణ యువజన అధ్యక్షుడు కొక్కెర సతీష్, నాయకులు వంగల గణపతి, దిలీప్, మొగిలి మల్లేష్, మహిళా నాయకురాలు జాడ ఆర్తి, జి రజిత, ప్రియాంక, ప్రవళిక లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-09-2024)MAADD_times of varha main (13-2).qxd 9/12/2024 6:22 AM Page 6



## బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో కల అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు నల్ల రిబ్బన్ లు కట్టుకొని, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, దేశంలో 60 శాతం బీసీ జనాభా ఉంటే, కేంద్రంలో బిసి ఉద్యోగులు 16 శాతమేనని, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు 54 లక్షలు కాగా బీసీ ఉద్యోగులు నాలుగు లక్షల అరవై రెండు వేలు మాత్రమేనని ఇది కేంద్ర ప్రభుత్వాలు బీసీలపై చూపిస్తున్న వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. బీసీ జనాభా ప్రాతిపాదికన 20 లక్షలు ఉద్యోగాలలో బీసీలు ఉండాల్సిన స్థానంలో కేవలం 4,60,000 మాత్రమే ఉన్నారని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర జనాభాలో 56శాతం బీసీలు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలు కేవలం 9 శాతం మాత్రమే ఉన్నారని వివరించారు. మండలి కమిషన్ బీసీ ల ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నివేదిక ఇస్తే ఆ నివేదిక ఇచ్చినప్పటికీ, నివేదిక ఇచ్చి 40 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో 76 సంవత్సరాలుగా బీసీలకు ఉద్యోగాలలో అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో నిరుద్యోగ బిసిలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుమ్ముల శ్రీనివాస్, శాఖపూరి భీమ్ సేన్, పెండ్లి రాములు, ఆరెందుల రాజేశం, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, చంద్రగిరి చంద్రమౌళి, సిరిపురం రాజన్న లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలి

**కుల గణన నిర్వహించి, బీసీల శాతాన్ని లెక్కించాలి**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు**

**డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్**

**సంఘం పట్టణ నూతన కమిటీ ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



గత పాలక ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లను 40 శాతం నుండి 20 శాతానికి కుదించాయని వెంటనే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పట్టణ నూతన కమిటీని నియమించి, సభ్యుల కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీల ఇచ్చి, గద్దెనెక్కి, అనంతరం బీసీలను పట్టించుకోవడంలేదని ఘాటుగా విమర్శించారు. నాటి టిపిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి లో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఆ ఊసే లేకపోవడం బాధాకరమన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ లు పెండింగ్లో ఉన్నాయని, దాంతో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు కనీసం పరీక్ష ఫీజు సైతం కట్టుకోలేని పరిస్థితిలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ స్కాలర్షిప్ లను, ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ గౌడ్ ల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పట్టణ, మండల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. అధ్యక్షునిగా సకినాల శంకర్ తోపాటు మరోకరు రాయబారపు కిరణ్ అధ్యక్ష భరిలో పోటీలో నిలువగా, సమావేశానికి హాజరైన సభ్యులచే ఓటింగ్ నిర్వహించామన్నారు. అందులో 47 మంది సభ్యులకు గాను సకినాల శంకర్ కు 36 ఓట్లు లాగా రాయబారపు కిరణ్ కు 11 ఓట్లు రావడంతో 26 ఓట్ల మెజారిటీతో సకినాల శంకర్ గెలుపొందారని వివరించారు. నూతన అధ్యక్షుని గెలుపొందిన సకినాల శంకర్ నేతృత్వంలో పట్టణ పూర్తిస్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు. సంఘం పట్టణ అధ్యక్షుడిగా సకినాల శంకర్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల సతీష్ బాబు, కోశాధికారిగా కడలి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా పోలు శ్రీనివాస్, బొలిశెట్టి రాజన్న, ముఖ్య సలహాదారులుగా నోముల ఉపేందర్ గౌడ్, రామసాని శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా భేర వేణుగోపాల్, కుర్రే శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా తడిగొప్పల రవిరాజా, ఎండి సలాముద్దీన్, ఉపాధ్యక్షులుగా వొద్దం సాగర్ బాబు, దేవులపల్లి ప్రభాకర్, ఏదులాపురం రాజు, పారుపల్లి శివరామకృష్ణ, జాయింట్ కార్యదర్శిగా ఎం సత్యనారాయణ, గాండ్ల సంజీవ్, తవటం శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పోలు సంపత్, మదసాని శంకర్ గౌడ్, మీడియా ఇన్చార్జిగా శ్రీరామోజుల సంతోష్ చారి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మహారాజుల సంపత్, కటుకోజ్వల వేణు, దానపల్లి తిరుపతి, గోల్డ్ రాజు, దానపల్లి సత్యం, కాగితం శ్రీనివాస్ లను నియమిస్తూ, వారికి నియమాక పత్రాలు అందజేశారు.

## క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యుపిఎస్ అండ్ జిఎ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 60వ వార్షిక క్రీడల్లో భాగంగా బుధవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన నియర్ బై ఏరియా పోటీలలో బెల్లంపల్లి, మందమర్రి ఏరియా బాడీ బిల్డింగ్ వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, గెలిచేందుకు కృషి చేయాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటి, కోలిండియా స్థాయి పోటీల్లో రాణించి, పథకాలు సాధించి, సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడిశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా అసోసియేషన్ గౌరవ కార్యదర్శి కార్తీక్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, అసోసియేషన్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా కోఆర్డినేటర్ కిరణ్, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్, కెప్టెన్లు వెంకటేశ్వర్లు, మురహరి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహిళ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వకరణం



**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని మహిళా యూనివర్సిటీకి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వకారణం, చరిత్రలో లిఖించబడిన విషయం అని అన్నారు. ఆమె పేరు పెట్టడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి నిండుగా ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. తెలంగాణలో ఉన్న బడుగు బలహీన వర్గాలను గౌరవించే విధంగా ఆ నిర్ణయం ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో కొంగు నడుముకు కట్టుకొని కొడవలి పట్టుకుని భూస్వాములకు ఎదురొడ్డి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉన్న రాష్ట్ర మంత్రి వర్గాన్ని ఒప్పించి చాకలి ఐలమ్మను గౌరవించి ఆమె మనుమరాలికి మహిళా కమిషన్ లో సభ్యులుగా ఇవ్వడం గర్వకారణం అన్నారు.గత ప్రభుత్వం ప్రగతి భవన్ అని విర్రవీగిన బీ.ఆర్.ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జ్యోతి బా పూలే గా నామకరణం చేసిందని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల తరఫున నిండుగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. నియోజకవర్గంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.

# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**పోలీసు కళాబృందాల చే అవగాహన కార్యక్రమం తుంగతుర్తి సీఐ శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ గారు, మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. సీఐ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ఏఎస్ఐ భగవాన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ సహదేవ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**లేనిపక్షంలో సెప్టెంబర్ 13 నుండి నిరవధిక సమ్మె**

**అధికారులు స్పందిస్తేనే సమస్య పరిష్కారం**

**ఎస్సీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి




సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఎస్ఆర్పి ఓసిపి లో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల వేతన సమస్యలు పరిష్కరించి, వారికి పని భద్రత కల్పించాలని, లేనిపక్షంలో సెప్టెంబర్ 13 నుండి కన్వేయన్స్ డ్రైవర్లు నిరవధిక సమ్మె నిర్వహిస్తారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ స్పష్టం చేశారు. కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని బుధవారం జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సింగరేణి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాల సమస్యలు పరిష్కరించి, వారికి పని భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 29న సింగరేణి అధికారులకు సమ్మె నోటీసు అందజేయడం జరిగిందని, అయినప్పటికీ సింగరేణి అధికారులు మాత్రం ఇప్పటివరకు సమస్యను పరిష్కరించే విధంగా చొరవ చూపలేదని, దీంతో సెప్టెంబర్ 13నుండి కన్వేయన్స్ డ్రైవర్లు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని స్పష్టం చేశారు. కన్వేయన్స్ డ్రైవర్ల కోరికలు గొంతెమ్మ కోరికలు కావని తెలిపారు. సింగరేణి యాజమాన్యం కన్వేయన్స్ డ్రైవర్లకు ఎంత వేతనం ఇవ్వాలి, బోనస్ ఎంత కట్టివ్వాలి, సీఎంపీఎఫ్ ఎంత మినహాయింపు చేయాలని పూర్తి వివరాల తోనే టెండర్లు పిలవడం జరుగుతుందని, కానీ బినామీ ఓనర్లు సింగరేణి యాజమాన్యం ఇచ్చే హక్కులు ఏవి కార్మికులకు వర్తింప చేయకుండా, బినామీ ఓనర్ల ఖజానా నింపుకుంటున్నారని విమర్శించారు. పైగా ఏ కార్మికుడైన బినామీ ఓనర్లకు వ్యతిరేకంగా మాట్లాడిన, తన వేతనాల గురించి మాట్లాడిన, ఆ కార్మికునీ నిర్దాక్షిణ్యంగా విధుల నుండి తొలగించడం జరుగుతుందని ఆరోపించారు. కార్మికులు అధికారులకు తమ గోడు చెబితే పట్టించుకునే పరిస్థితులు లేవన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు భరోసా ఇచ్చేది ఎవరని ప్రశ్నించారు. సింగరేణిలో ఏ విభాగంలో లేని శ్రమదోపిడి, ఆర్థిక దోపిడీ కన్వేయన్స్ డ్రైవర్ లో మాత్రమే కనిపిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాలకు వారికే ఇప్పించే విధంగా, వారికి పని భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకొని, డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 13 నుండి నిరవధిక సమ్మెలో కన్వేయన్స్ డ్రైవర్లందరూ సమస్య పరిష్కారం అయ్యేవరకు సమ్మెలో కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి గట్టు మహేందర్, కన్వేయన్స్ డ్రైవర్ల విభాగం అధ్యక్షుడు కాసీపేట రాజేశం, కార్యదర్శి సంపత్ రావు, నాయకులు రాజు, సురేష్, సతీష్ లు పాల్గొన్నారు.


# స్కూటీ పై వచ్చి క్యాష్ బ్యాగ్‌తో ఉడాయింపు...

**లక్ష 96 వేలు చోరీ.... లబోదిబోమంటున్న రైతు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బ్యాంక్ నుండి డబ్బులు డ్రా చేసుకొని భార్యాభర్తలిద్దరూ బైక్ పై ఇంటికి వెళుతుండగా అనుసరిస్తూ వెనకనుండి వచ్చిన ఆగంతకుడు బ్యాగ్ లో ఉన్న లక్ష 96వేలతో పాటు విలువైన డాక్యుమెంట్లు కల్గిన బ్యాగ్ ను లాక్కోని పారిపోయిన ఘటన నవీపేట్ మండలంలోని జన్నేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మాక్లూర్ మండలం అల్వాపూర్ గ్రామనికి చెందిన రైతు చిన్నయ్య తన భార్యతో కలిసి నవీపేట్ మండలం జన్నేపల్లి గ్రామంలోని కెనరా బ్యాంకు నుండి లక్ష 96 వేలు డ్రా చేసుకొని బైక్ పై ఇంటికి వెళుతున్నారు.బ్యాంక్ నుండి క్యాష్ బ్యాగ్ తో బయటకు వచ్చిన దంపతు





లిద్దరిని అనుసరిస్తూ వెనకనుండి నలుపు రంగు స్కూటీ పై వెంబడించిన ఆగంతకుడు మార్గమధ్యలో బాధితుని భార్య చేతిలో నుండి బ్యాగ్ ను లాక్కొని పారిపోయాడు. బ్యాగ్ లో లక్ష 96వేల నగదుతో పాటుగా పట్టా పాస్ బుక్స్, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా బుక్కులు ఉన్నాయని బాధితులు వాపోయారు.బాధిత రైతు చిన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నవీపేట్ ఎస్సై వినయ్ తెలిపారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితున్ని త్వరలో నే పట్టుకొంటామని ఆయన పేర్కొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
12-09-2024



## సూర్య నగర్ కాలనీ గణపయ్య సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



సూర్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతల వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొర్ర జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో వినాయక చవితి పండగ నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణపయ్య విగ్రహానికి నిత్యం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రమంలో బుధవారం రోడ్ నెంబర్ 3 లో గల వినాయకుని మండపం వద్ద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సూర్య నగర్ కాలనీ భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల కాలనీలా భక్తులు భారీ సంఖ్యలో వినాయకుని మండపానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో ఘనపయ్యని పూజించే తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మద్ది రాజేందర్ రెడ్డి, అన్నదాతలు ఏనుగు నరసింహారెడ్డి,రావుల ధర్మారెడ్డి, సభ్యులు గంట శ్రీనివాస రెడ్డి, మా రెడ్డి చంద్రారెడ్డి, తంగేళ్ల సంజీవరెడ్డి, విగ్రహ దాత అంతటి స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీకి చెందిన వ్యక్తి..

**ఓసారి కాంగ్రెస్.. మరోసారి బిఆర్ఎస్...**

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని రాజకీయాలు..**

**అభివృద్ధి పేరుతో ఊసరవెల్లిలా పార్టీలు మారుస్తున్న గాంధీ...**

**పత్రికా సమావేశంలో అరికెపూడి పై ధ్వజమెత్తిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఊసరవెల్లిలా ఎప్పటికప్పుడు అభివృద్ధి పేరుతో పార్టీలను మారుస్తూ నమ్ముకున్న నాయకులను, కార్యకర్తలను మోసం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆరోపించారు. వివేకానంద నగర్ డివిజన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గాంధీ పై నిప్పులు చెరిగారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజల అండదండలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అరికెపూడి గాంధీ పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన కొంతకాలంలోనే ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిఆర్ఎస్ లో చేరి రెండు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసే కోట్లాది రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం మర్చిపోయారని గుర్తు చేశారు. నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను ప్రజలను మోసం చేయడంలో గాంధీ పేరు పెట్టుకున్న అరికెపూడి ముందు వరుసలో ఉన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీ తాను పార్టీ కండువా కప్పుకోలేదు అనడం హాస్యాస్పదంగా ఉందని రంగారావు దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ద్వారా తాను దేవాలయం కండువా కప్పుకోవడం జరిగిందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రేవంత్ రెడ్డి ఇల్లు దేవాలయమా



కండువా కప్పడానికి ఆయన పూజారా అంటూ వ్యంగంగా మాట్లాడారు. తాను ఏ పార్టీలో లేనని ప్రతిపక్ష హోదాలో ఉన్నానని ఓ పక్క చెబుతూనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు పొందుతూ ఆ పార్టీలో తానులేనని కండువా కప్పుకోలేదని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం వెనుక అంతర్యం ఏమిటని రంగారావు ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ నాయకులు హైకోర్టులో వేసిన పిల్ కు భయపడి కానీ ప్రతిపక్షంలో ఉన్నానని ఓ మీడియా సమావేశంలో చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు.

## గణేశుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలి : పెద్ద భాస్కర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆది దేవుడైన గణేశుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు అన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని రామారావునగర్ లో శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని ఆయన సందర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివపుత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు గుండ్లకొండ నాగరాజు, గుండ్లకొండ మద్దిలేటి,కె యం వెంకటరాముడు,పేట పెద్దయ్య, పూలకుంట కదిరప్ప, గుండ్లకొండ నాగన్న, గుండ్లకొండ బాలు, గుండ్లకొండ మహేందర్, కె యం రాఘవేంద్ర, జి మధు, పి పురుషోత్తం, జి మధుసూదన్, పి అరుణ్, భక్తులు నాయకులు పాల్గొన్నారు.

## రాజేంద్ర సింగ్‌కు రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ నియోజకవర్గంలోని కాలాకాల్ ఏరియాలో "మహాలక్ష్మి ప్రొఫైల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో సెక్యూరిటీ కార్మికుడు రాజేంద్ర సింగ్ గత ఐదు సంవత్సరాల నుండి సెక్యూరిటీ గా డ్యూటీ చేయడం జరుగుతుంది... ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ డ్యూటీ నుంచి ఏ కారణం లేకుండా తీసివేయడం జరిగింది... సెక్యూరిటీ రాజేంద్ర సింగ్ అనే కార్మికుడికి రావలసిన ఐదు సంవత్సరాల గ్రాడ్యుయేట్, బెనిఫిట్స్, ఇవి ఏమీ ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ రాజేంద్ర సింగ్ సెక్యూరిటీ కి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ పంపించేవారు, కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి సెక్యూరిటీ కార్మికునికి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "మహాలక్ష్మి ప్రొఫైల్ ప్రైవేట్ లిమిటెడ్," కంపెనీ దగ్గరికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి సెక్యూరిటీ కి రావలసిన వేతనం, గ్రాడ్యుయేట్స్, బెనిఫిట్స్, గురించి పలుమార్లు చర్చించి, సెక్యూరిటీ రాజేంద్ర సింగ్ కి రావాల్సిన గ్రాడ్యుయేట్, బెనిఫిట్స్, వేతనం మొత్తం కలిపి 80/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ కార్మికుడు రాజేందర్ సింగ్ మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## సంస్కృతిని కాపాడాలి.. విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడు..

**సనాతన ధర్మమే నిజమైన ధర్మం..అందరూ బాగున్నప్పుడే సమాజం బాగుంటుంది**

**సంస్కృతి సేవలు అభినందనీయం**

**కె.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సుమన్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని కె.పి.హెచ్.బి. పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు ఉంది నాకు కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కె.పి.హెచ్.బి. కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేశారు. రంగురంగుల హరివిల్లును వెదజల్లే విధంగా ఏర్పాటు చేసిన లైట్ల మధ్యన చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని కట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడని వినాయక పర్వదినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు వినాయకుల వద్ద భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని సూచించారు. సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఇతర మతాలను గౌరవించాల్సిన బాధ్యత పౌరుల పైన ఉందన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారు బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. కె.పి.హెచ్.బి. కాలనీలో సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి వినాయక నవరత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంప్రదాయ నృత్యం చేసిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు ను కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకల్, దేవ సహాయం రవి, రాజేష్ గౌడ్,అరవింద్ రెడ్డి, నలినీకాంత్, లుంగీరాజు, రాజు ముదిరాజు, శేషగిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

**ఆ విగ్నేశ్వరుని కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి..తెల్ల హరికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి మాధవరం కాలనీ ఏ బ్లాక్ రోడ్ నెంబర్ 2లోని శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్, యూత్ ఆధ్వర్యంలో నెలకొన్న విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు కుటుంబ సమేతంగా పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు తీసుకొని ఆ విగ్నేశ్వరుని కృపకుపాత్రులైనారు...

## పాము కాటుతో వ్యక్తి మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్లిన వ్యక్తిని పాము కాటువేయడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి...మండల కేంద్రానికి చెందిన దువ్వా నారాయణ (63) అనే వ్యక్తి గ్రామ శివారులో ఓ ప్రాంతంలో కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్లగా అతనిని ఓ పాము కాటేసింది. దీంతో అతను కేకలు వేయడంతో అటునుంచి వెళుతున్న గ్రామస్తులు అతన్ని హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

## చెరువును చెరబడితే.. చెరసాలే!

(మొదటి పేజీ తరువాయి)..

కబ్జా చేసుకొని పలువురు పెద్దలు ఫాంహౌజ్‌లు, విల్లాలను నిర్మించారనీ, వాటి నుంచి ప్రవహించే దుర్గంధపు నీరు ఉస్మాన్‌సాగర్‌లోకి చేరి కలుషితమవుతున్నదనీ, ఈ దుర్మార్గపు చర్యలు చూస్తూ ఊరుకుందామా? అని ఆయన ప్రశ్నించారు. చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేసినవారు ఎంతటివారినైనా వదిలిపెట్టబోమనీ, వారి నిర్మాణాలను 'హైడ్రా' నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో జరిగిన నిర్మాణాలను క్రమబద్ధీకరించే ప్రశ్నే లేదని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదేండ్లలో నిరుద్యోగులను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదనీ, తాము అధికారంలోకి రాగానే 30 వేల మంది ఉద్యోగుల నియామకాలు జరిపినట్టు సీఎం తెలిపారు. గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరిగిన లోపాలను సరిదిద్ది, ఈ విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేశామనీ, నిరుద్యోగ యువతలో విశ్వాసాన్ని పెంపొందిస్తూ ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా చేపడుతున్నామని ఆయన చెప్పారు.

## విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, బిజెపి నాయకులు కాంతారావు,

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 5 వ పేస్ హెచ్ఐజి వెల్ఫేర్ సొసైటీ వారి ఆహ్వానం మేరకు విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజా కార్యక్రమములో పాల్గొన్న కూకట్‌పల్లి జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, బిజెపి నాయకులు కాంతారావు, పూజా కార్యక్రమము అనంతరము శాలువా లతో సత్కరించిన కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కె. ముక్కంటి, వి.వి.రావు, కె .సత్యనారాయణ , సిహెచ్ అనంతరెడ్డి , డి .వి .ఎస్ రాజు , కె .విజయభాస్కర్ ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలిబోయిన శ్రీనివాస్ , మోహన్ , సూర్య , పులగం సుబ్బు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు...

## హనుమాన్ హిందూ మిత్ర ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



అబ్దుల్లా పూర్మెట్ మండలం తారామతి పేట్ గ్రామంలో బుధవారం హనుమాన్ హిందూ మిత్ర 41వ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని సుర్వి వినోద్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా రెండవ వార్డ్ సభ్యులు మద్ది శివ గౌడ్ సహకారంతో బ్లడ్ బ్యాంక్ డొనేషన్ క్యాంప్ ను పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ విజయ హాస్పిటల్ తరఫున ఫ్రీ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంతోమంది యువకులు ఉత్సాహంగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా రెండవ వార్డ్ మెంబర్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో బ్లడ్ అవసరం ఉన్న సమయానికి బ్లడ్ అందక ఎన్నో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని,ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఉన్న రోగులను ప్రాణదానం చేయాలన్నారు. మనం చేసే రక్త దానం ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టుతుందని, రక్తదానం చేయడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని, తసలేమియా క్యాన్సర్ రోగులకు కూడా ఈ రక్తదానం శిబిరాన్నించి అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తారామతి పేట్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి అధికారమిచ్చుంటే కేసీఆర్‌కు జైల్లో పెట్టేవాళ్లం

(మొదటి పేజీ తరువాయి)..

హైడ్రా అంటూ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రజలను మోసగిస్తున్నాయని ఆరోపించారు.

## ఎమ్మెల్యే పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈదుల సోమమ్మ (80) బుధవారం మృతి చెందగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కుటుంబాన్ని సందర్శించి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన అంబటి లక్ష్మమ్మ ఇటీవల మరణించగా ఆమె కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ పసుపులేటి వెంకట్ రెడ్డి శ్రీల కృష్ణమూర్తి వేణు నాతి శ్రీనివాస్ తదితరులున్నారు.



# యువకుడి దారుణ హత్య






టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

పాతకక్షల నేపథ్యంలో ఓ యువకుడి గొంతుకోసి దారుణం గా హత్య చేశారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండలంలో బుధవారం ఉదయం వెలుగు చూసింది. యువకుడి మృతదేహాన్ని ఎస్సారెస్పీ కాల్వలో పడేయడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఐలయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలగిరి మునిసి పాలిటీకి చెందిన వనగండ్ల కిరణ్‌కుమార్(27) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో తిరుమలగిరి పరిధిలోని హిల్స్‌కాలనీ నుంచి బైక్‌పై వెళ్తున్నాడు. కిరణ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి అతడిపై కత్తులతో దాడి చేశారు. స్పృహ కోల్పోయిన కిరణ్‌ను కారులో నాగారం మండలం డీ.కొత్తపల్లి గ్రామశివారులోని ఎస్సారెస్పీ కాల్వ వద్దకు తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లాక కిరణ్‌ను గొంతుకోసి చంపారు. మృతదేహాన్ని కాల్వలో పడవేసి దుండగులు అక్కడి నుంచి వెళ్లిపోయారని సీఐ తెలిపారు. బుధవారం ఉదయం కాల్వ వెంట పొలాలకు వెళ్తున్న స్థానికులకు కాల్వలో యువకుడి మృత దేహం కనిపించిందన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెళ్లి పంచనామా నిర్వహిం చినట్లు సీఐ తెలిపారు. కిరణ్‌కుమార్ అవివాహితుడు కాగా అతడి సోదరుడు సాయికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. త్వరలో దుండగులను పట్టుకుని హత్యకు దారితీసిన కారణాలను ప్రకటిస్తామన్నారు. సంఘటనా స్థలాన్ని సూర్యాపేట డీఎస్పీ జీ రవి పరిశీలించారు. డాగ్ స్క్వాడ్స్, క్లూస్‌టీం, ఫోరెన్సిక్ బృందాలు ఆధారాలు సేకరించాయి.

### హత్యకు వివాహేతర సంబంధమేనా కారణమా?

దుండగుల దాడిలో చేతిలో హత్యకు గురైన కిరణ్‌కుమార్‌కు తిరుమలగిరికి చెందిన మహిళ తో వివాహేతర సంబంధం ఉందని అనుమానిస్తున్నారు. ఈ విషయంలో కిరణ్‌తో గతంలో ఓ వ్యక్తి గొడవ పడినట్లు సమాచారం. మృతుడి సోదరుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఫత్తెపురం విజయ్‌తో గతంలో గొడవపడ్డాడని, అతడే తన తమ్ముడిని హత్య చేశాడని అనుమానం వ్యక్తం చేశాడు. ఆ దిశగా విచారణ చేసి, నేరస్తులను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

# మహా అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో చత్రపతి శివాజీ యువ సేన వారు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవం భాగంగా ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని బుర్ర నరేష్ వారి కుమారుని జన్మ దిన సందర్భంగా వారి ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తులం దరూ ఆ గణనాధుని ఆశీస్సులు పొంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# యూనివర్సిటీలకు పోరాటయోధుల పేర్లు పెట్టడం అభినందనీయం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని కోటి మహిళా యూనివర్సిటీకి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వకారణం,చరిత్రలో లిఖించబడిన విషయం అని అన్నారు. ఆమె పేరు పట్ల సీఎం రేవంత్ రెడ్డికి నిండుగా ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. తెలంగాణలో ఉన్న బడుగు బలహీన వర్గాలను గౌరవించే విధంగా ఆ నిర్ణయం ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో కొంగు నడుముకు కట్టుకొని కొడవలి పట్టుకుని భూస్వాములకు ఎదురొడ్డి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉన్న రాష్ట్ర మంత్రి వర్గాన్ని ఒప్పించి చాకలి ఐలమ్మను గౌరవించి ఆమె మనుమరాలికి మహిళా కమిషన్ లో సభ్యులుగా ఇవ్వడం గర్వకారణం అన్నారు. గత ప్రభుత్వం ప్రగతి భవన్ అని విర్రవీగిన బీ.ఆర్.ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జ్యోతి బా పూలే గా నామకరణం చేసిందని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని బిక్కేరు వాగు నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుకను తరలించబోమని ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కి తాను వినతిపత్రం అందజేస్తానని అన్నారు. ప్రభుత్వ అవసరాల కోసం ఇతర కార్యక్రమాల కోసం తప్ప అక్రమంగా ఇసుకను మాత్రం తరలించబోమన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న విద్యార్థుల ప్రజల కోరిక మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించానని చెప్పారు. అలాగే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. త్వరలోనే శ్రీరామ్ సాగర్ జలాలను రప్పించడం కోసం తన శక్తివంతం లేకుండా కృషిచేసి రైతాంగానికి సాగునీరు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ ,మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రాజయ్య, సంకేపల్లి కొండల్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, బత్తుల శ్రీనివాస్, ఫతేపురం సుధాకర్, ఎండి ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి.. ప్రజలకు వారదులుగా వివరించేవారు ప్రభుత్వ ఉద్యోగులే

- టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో టిఎన్జీవోస్, టీజీవో సంఘాలు తమ హక్కులను సాధించుకోలేకపోయాయి.
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లేది ఉద్యోగస్తులే
- "దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం అన్ని సంఘాలు సమిష్టిగా కృషిచేసి సాధించుకోవాలి
- తెలంగాణ రాష్ట్రంలో టీ ఎన్ జి వో సంఘమే అతిపెద్ద యూనియన్
- ఇతర గుర్తింపు లేని సంఘాలు ప్రభుత్వానికి మీడియాకు తప్పుదోవ పట్టించే కృషి చేస్తున్నారు. జాగ్రత్త
- ఏలూరు శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కలిగి ఉన్న టీజీవోస్, టిఎన్‌జిఓ యూనియన్ రాజ్యాంగపరంగా సంపాదించిన హక్కులను టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నష్టపోయామని రాష్ట్ర గజిటెడ్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు ఆవేదన వ్యక్తపరిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ అధికారుల ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికల అధికారి డాక్టర్ రామారావు సమక్షంలో ఏకగ్రీవ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం రాష్ట్రంలోని అన్ని యూనియన్ లలో కన్న టి ఎన్ జి ఓ యూనియన్ అతిపెద్ద యూనియన్ అని, అన్ని శాఖల ఉద్యోగస్తుల ప్రాతిథిద్యం వహించే టీఎన్జీవోస్ యూనియన్ అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకు వెళ్ళేది ఉద్యోగస్తులేనని ఆయన వివరించారు, అందుకోసం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులు ఉద్యోగ సంఘాలేనని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది ఉద్యోగస్తుల సభ్యత్వాలు కలిగిన టి ఎన్ జి ఓస్ జేఏసీ యూనియన్ అని ఆయన వివరించారు. ఉద్యోగస్తులకు రావాల్సిన ఆరు పిఆర్సి లతోపాటు డీఏలు పొందాల్సి ఉందని, అందుకుగాను ఉద్యోగ సంఘాలు సమిష్టిగా ప్రభుత్వంతో సామరస్య వాతావరణం లో వ్యవహరిస్తూ సాధించుకోవడానికి తమతో కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. విపత్తులు ఏర్పడిన సమయాలలో ప్రభుత్వ ఉద్యోగస్తులు చేస్తున్న కృషి అమోఘమని తెలిపారు. అంతేగాక ప్రజల సమస్యల పరిష్కారం కోసం తారతమ్యం లేకుండా ముందుండి వారికి ఆదుకోవడం జరుగుతుందని శ్రీనివాసరావు వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగస్తులు యూనియన్ ఎన్నికల్లో పాల్గొనడం గొప్ప విషయమని, భవిష్యత్తులో టీఎన్జీవోస్ యూనియన్ భవన నిర్మాణం కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలో ఎన్నికల నిర్వహించుకోవడం వల్ల భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ ఉద్యోగ అధికారుల సంఘ కార్యవర్గానికి ఆయన ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం రూపొందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వాటి ఫలాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లినందుకు ఉద్యోగులు నిర్వహిస్తున్న పాత్ర హర్షనీయమని అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించుకునేందుకు రాష్ట్ర యూనియన్ లో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, తదనంతరం చర్చల ద్వారా పరిష్కార మార్గాలను కనుగొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, వరదలలో నష్టపోయిన ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో ఉద్యోగస్తులు తమ వంతు పాత్ర నిర్వహించడం గాక విరాళాలను కూడా అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ అధికారుల సంఘం అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ గా విధులు నిర్వహిస్తున్న సి జగన్మోహన్ ప్రసాద్ ను ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు, అసోసియేట్ అధ్యక్షులుగా ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ పనిచేస్తున్న దొంత కవిత, ఉపాధ్యక్షులు 1గా, ఎం జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు 2 గా, పి యాదయ్య, ఉపాధ్యక్షులు 3గా, జి అంబిక, యూనియన్ కార్యదర్శిగా సిహెచ్ శ్రీనివాస్, సహ కార్యదర్శి 1 గా, ఎస్ సైదులు, సహకార దర్శి 2 గా, టి ప్రవీణ్ కుమార్, సహ కార్యదర్శి మహిళ గా, ఎం బాలమణి, యూనియన్ కోశాధికారిగా బి హరికిషన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డాక్టర్ ఎం చంద్రారెడ్డి, పబ్లిక్ సెక్రెటరీగా సి మోహన్ కుమార్ ఆఫీస్ సెక్రటరీగా డాక్టర్ పి చైతన్య కల్చరల్ సెక్రటరీగా జి రాములు, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కార్యదర్శిగా మారుగొని దినకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా పి అశోక్ కుమార్, ఎం శ్రీనివాస్ శ్రవణ్ కుమార్ పెద్ది, డాక్టర్ డి. శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి డాక్టర్ కె రామారావు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సామ్యూలు సి జగన్మోహన్ రెడ్డి ప్రసాద్ కు వివిధ ప్రాంతాలకు చెందిన అధికారులు శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ బృహత్తర తెలంగాణ అధికారుల సంఘం ఎన్నికల రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జిల్లా అధికారులు భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తిని చాటుకున్న ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి..





టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోనీ శ్రీ సీతాసుందర రామచంద్ర స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్తులతో సమావేశమై, ధ్వజస్తంభం ప్రతిష్టాపన జరిగి, చాలా రోజులవగా గత కార్యక్రమాల లెక్కలను సరిచూసుకొని, పెద్దల సమక్షంలో ఎన్నో కార్యక్రమాలలో పాల్గొంటూ, మన గ్రామ రామాలయ గుడి చుట్టూ ప్రహరీ గోడ, బండలు, టైల్స్, కుర్చీలు కావాలనగానే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి, వెంటనే రూ.30 లక్షల వ్యయంతో గుడి నిర్మాణానికి అవసరమైన పనులను పూర్తి చేయాలని కోరారు. ఇంత వ్యయాన్ని నా ఊరు ప్రజలందరూ బాగుండాలని, ఆ గుడి ప్రాంగణంలో ఉన్న దేవుడు అందరిని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని దాత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతరం గుడి కట్టిస్తానని మాట ఇచ్చి, పనిని ప్రారంభించాలని ముగ్గు పోయడం జరిగిందన్నారు. గ్రామస్తుల తరఫున ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమారస్వామి, కాకన్నా, పరుపాటి రాజిరెడ్డి, ఐరెడ్డి వెంకటరెడ్డి, గబ్బెట బాబు, పితాపురం బిక్షపతి, కోలా అనిల్, వెంకటయ్య, సంధి బుచ్చిరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం క్రీడా పోటీలు

- పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు వేరువేరుగా టోర్నమెంట్
- 23 నుంచి 27 వరకు జరిగే క్రీడా సంబరాలకు వేదికగా కలెక్టరేట్ గ్రౌండ్
- విన్నర్ జట్టుకు రూ.10వేలు, రన్నరప్ కు రూ.5వేల నగదు, ట్రోఫీ
- స్పెషల్ అప్పీయరెన్స్ గా సౌందర్య, సౌమ్య, పూర్ణ, హుస్సాముద్దీన్
- ఈనెల 15లోగా ఆన్లైన్‌లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలి
- వివరాలు వెల్లడించిన సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీమంత్రి ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం ఈనెల 23 నుంచి 27 వరకు పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నగర మాజీ మేయర్, సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసగృహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా తండ్రి డి. శ్రీనివాస్ కు అతి సన్నిహితుడైన డి. సాయిలు తోపాటు సొసైటీ సభ్యులతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సాయిలు స్వయంగా ముందుకు వచ్చి ఈ టోర్నమెంట్ కు సంబంధించిన వ్యవహారాలన్నీ తానే స్వయంగా చూసుకుంటానని ముందుకు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సంయుక్త సహకారం అందించడం శుభపరిణామం అన్నారు. ఇందులో భాగంగా జూనియర్ కాలేజీలు, పాఠశాలలలో చదువుతున్న బాల బాలికలకు వేర్వేరుగా కబడ్డి, వాలీబాల్, ఖో ఖో, బాస్కెట్బాల్, బాక్సింగ్ క్రీడాంశాలతో పాటు బాక్సింగ్ లో పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలను జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో ఈనెల 23 నుంచి 27 వరకు నిర్వహిస్తామన్నారు. అయితే 23న ఉదయం 9 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనే జట్ల బృందం ప్రదర్శించే మార్చ్ ఫాస్ట్ లో ఉత్తమ ప్రదర్శనకు మొదటి బహుమతిగా రూ.5వేల నగదు, ద్వితీయ బహుమతిగా రూ.2వేల నగదును ప్రోత్సాహకంగా అందజేస్తామన్నారు. ప్రతి పాఠశాల నుంచి పది వరుసలలో ప్రాతినిధ్యాలు ఉంటేనే ఈ టోర్నీలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఇందులో భాగంగా నిర్వహించే నాలుగు క్రీడాంశాలలో బాల బాలికలకు వేరువేరుగా క్రీడాంశాల వారీగా గెలుపొందిన జట్టుకు రూ.10వేల నగదు తో పాటు ట్రోఫీ, అదేవిధంగా రన్నరప్ జట్టుకు రూ.5వేల నగదు తో పాటు ట్రోఫీని బహుకరిస్తామన్నారు. ముఖ్యంగా కేవలం పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కోసమే నిర్వహిస్తున్న ఈ టోర్నీలో పాల్గొనేవారు సంబంధిత విద్యాసంస్థల నుంచి ధృవీకరించబడిన పత్రం ద్వారా ప్రారంభోత్సవం రోజున రిసెప్షన్ కౌంటర్ లో అందజేయాలన్నారు. లేనిపక్షంలో టోర్నీలో పాల్గొనేందుకు అనర్హులు అన్నారు. ఇకపోతే పైన తెలిపిన కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్ టోర్నమెంట్ లో ప్రాతిరిద్యం వహించే జట్లు జట్టు సభ్యుల సంఖ్య పదిమందికి మించరాదన్నారు. అదేవిధంగా ఖో ఖో లో పాల్గొనే వారి జట్టు సభ్యుల సంఖ్య 12 మందికి మించరాదన్నారు. అయితే పాల్గొనే క్రీడాకారులు కేవలం ఒకే క్రీడాంశంలో మాత్రమే ప్రాతినిధ్యం వహించాలి కానీ ఇతర క్రీడాంశాలలో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉండదన్నారు. అదేవిధంగా బాక్సింగ్ లో గెలుపొందిన విజేతకు రూ.3వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2వేలు నగదు అందజేయబడుతుందన్నారు. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులందరికీ భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. టోర్నమెంట్ నియమ నిబంధనలను అనుసరిస్తూ ఎంట్రీల నమోదు కోసం https://ds-memorial-tournament-info వెబ్సైట్ ద్వారా లేదా 9440066250 నంబర్ కు ఫోన్ చేసి ఫిజికల్ డైరెక్టర్, జిల్లా వామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి కి వాట్సాప్ ద్వారా ఈనెల 15న సాయంత్రం 5 గంటల లోగా ఎంట్రీ నమోదు చేసుకోవాల న్నారు. ఈ తరం క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చే విధంగా ఐదు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నీలో జిల్లా కేంద్రానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారులైన హాకీ క్రీడాకారిణి యెండల సౌందర్య, ఫుట్బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్య, ఎవరెస్ట్ పర్వతారోహకురాలు మాలావత్ పూర్ణ, ఇంటర్నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ మహమ్మద్ హుస్సాముద్దీన్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ టోర్నీ విజయవంతానికి జిల్లా ప్రజలంతా సహకరించాలని కోరారు. మిగతా వివరాల కోసం 77749 56789 (ధర్మపురి సంజయ్), 9848060999 (డి. సాయిలు), 99 48287937 (వేల్పూర్ సురేష్), 9440066250 (టివిద్యాసాగర్ రెడ్డి) నీ సంప్రదించాలన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066